




మార్కెట్లోకి 'మహీంద్రా ట్రాక్టర్స్'



ప్రజాశక్తి-నెల్లూరు: దేశంలోని వ్యవసాయ రంగానికి సంబంధించిన విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చేందుకు అన్ని రకాల వ్యవసాయ అవసరాలు తీర్చగలిగే ఏడు లైట్ వెయిట్ ఫోర్ వీల్ డ్రైవ్ ట్రాక్టర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్ ఫార్మ్ డివిజన్ సిఇఒ విక్రమ్ వాఘ్ పేర్కొన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ డిజైన్, ఇంజన్లో ఓజా గణనీయమైన మార్పులు చేయడం జరిగిందన్నారు. ఓ జా 7 ఉత్పాదనలను విడుదల చేసిందని ఇంటెలిజెన్స్ ప్యాక్, ఉత్పాదక ప్యాక్ ఆటో మెషిన్ ప్యాక్ లో ఈ వాహనాలు లభిస్తాయన్నారు. ఇప్పటికే వీటిలో కొన్ని వాహనాలను మార్కెట్లోకి విడుదల చేయగా, మిగిలిన మోడల్స్‌ను అక్టోబర్ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నా మన్నారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

సదుపాయాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యం

-కార్పొరేషన్ ఎదుట సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా



నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం నగర నియోజక వర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పనలో విఫలమైందంటూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజానీకంతో మహాధర్నా కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నగర నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ చేపట్టిన ప్రజా పోరుయాత్ర ముగింపు సందర్భంగా బారాషాహీద్ గ్రౌండ్స్ నుంచి భారీ ప్రదర్శనను కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపట్టారు. కార్పొరేషన్ కమిషనర్ వచ్చి సమస్యలపై సమాధానం చెప్పాలని సిపిఎం నాయకులు పట్టు పట్టడంతో వారిని లోపలికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. గేటు వద్ద తోపులాట,ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నగర మేయర్ పొట్లూరి స్రవంతి గేటు వద్దకు విచ్చేసి ప్రజలతో సిపిఎం నాయకులతో మాట్లాడ డంతో సామరస్య వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు మాటాడుతూ నగర నియోజకవర్గంలో సిపిఎం ప్రజా పోరుయాత్ర పేరుతో 28 వార్డులలో పాదయాత్ర నిర్వహించామన్నారు. ప్రజలందరినీ కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకునే కార్యక్రమం జరిగిందన్నారు. నగరం పెన్నా నది ఒడ్డునే ఉన్నా 28 వార్డులలో ఎక్కడ కూడా తాగేందుకు గుక్కెడు మంచినీళ్ల కార్పొరేషన్ కుళాయిలలో రావడం లేదన్నారు. ప్రతి కుటుంబం మంచినీళ్లను కొనుక్కుని తాగుతుందన్నారు. పరోక్షంగా వైసిపి ప్రభుత్వం మంచినీళ్ల వ్యాపారాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఓవైపు పెన్నా నది, మరోవైపు స్వర్ణాల చెరువు లాంటి పుష్కలమైన నీటి వనరులు ఉన్నప్పటికీ నగరంలో ఇటువంటి పరిస్థితి దాపురించడం సిగ్గుచేటన్నారు. పారిశుధ్య కార్మికులు తక్కువగా ఉండడం చేత పారిశుధ్యం లోపించిందన్నారు. వంట కాలువలు వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధపరితంగా తయారై ఉన్నాయన్నారు. దోమల విజంభిస్తున్నాయని, డయేరియా, విష జ్వరాలతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన కనీస మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 53 , 54 డివిజన్ లలో ప్రభు త్వ బ్యాంకును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని, దాంతో ముడిపెట్టి రద్దు చేసిన రేషన్ కార్డులు,పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. టిడ్కో గహాలలో కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి నగర నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట ్టనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలు కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్లి కమిషనర్ లేదా మేయర్ ఎవరు అందుబాటులో ఉంటే వారికి వినతిపత్రం అందజేసి వెనుదిరిగి వెళ్తామంటూ పోలీసులతో వాదనకు దిగారు. ఈ సమయంలో అప్పటి వరకు ప్రశాంతంగా సాగిపోతున్న మహ ధర్నాలో ఒక్కసా రిగా ఉద్రిక్తత నెలకొంది. కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవ డంతో ఇరువురి మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. చివరకు పోలీసు అధికారులు సమాచారాన్ని మేయర్‌కు అందజేయడంతో కార్యాలయం నుంచి ప్రజల వద్దకు చేరుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. మేయర్ చొరవతో శాంతియుతంగా ప్రజలు కార్యాలయం ఆవరణలోకి వచ్చి మేయర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఇందుకు అంగీకరించిన మేయర్ , సిపిఎం నాయకులతో, ప్రజలతో కలిసి నడిచి కార్యాలయం వద్దకు చేరుకొని వినతిపత్రం స్వీకరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తానని హామీని ఇచ్చారు. మేయర్ హామీతో మహ ధర్నా కార్యక్రమాన్ని సిపిఎం నాయకులు ముగించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్‌బీ, పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ, మూలం ప్రసాద్, ఆర్ శ్రీనివాసులు, ఎన్ వి సుబ్బమ్మ, పి.వేణు, కె.చిరంజీవి, శాఖా కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, నారాయణ, రఫీ, జాఫర్, ఫయాజ్, ప్రసాద్,అంకయ్య, అమాన్, బాబురావు పాల్గొన్నారు.



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న దృశ్యం




గేట్లు ఎక్కి వస్తున్న నాయకులు



మాట్లాడుతున్న ఇంటూరి

చంద్రన్న పాలనలో మహిళలకు రక్షణ

ప్రజాశక్తి-కందుకూరు: తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన మహాశక్తి కార్యక్రమాన్ని, మండలంలోని మోపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , మహిళా నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ మహాశక్తి పథకాలపై ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో భాగంగా, మహిళల కోసం ప్రకటించిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు పరిపాలనలో మహిళలకు పూర్తి రక్షణ ఉండేదని, ఎవరైనా మహిళల జోలికి వస్తే వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.కార్యక్రమంలో నార్నే రోశయ్య, తోకల వెంకటేశ్వర్లు, తానికొండ రోశమ్మ, చిన్నమ్మాయి, నాగినేని మధులత, తోకల శిరీష, పద్మ, శాంతి, సులోచన, నవులూరి ఉమామహేశ్వరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దాత

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: "ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం పేదవారికోసం వృద్ధులను, వికలాం గులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందిం చడం జరిగింది.ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహా యం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగు తుందని ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ అన్నారు. కార్యక్రమ ంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ షంషుద్దీన్ పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

రైతుల విస్తత ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కషి చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సహకార శాఖ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సహకారంతో టౌన్ హాల్ లో ఏర్పాటు చేసిన సహకార సంఘాలు – అవగాహనా సదస్సును మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మందకొడిగా ఉన్న సహకార రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆలోచన చేస్తూ, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనుభవజ్ఞులైన, సమర్థవంతమైన వ్యక్తులను సంఘాలకు చైర్మన్లుగా, సభ్యులుగా నియమిం చామన్నారు. సహకార బ్యాంకులను పటిష్ట పరచడం, రైతులకు విస్తతంగా సేవలందించడం, సహకార రంగంపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకార సంఘాల అభ్యున్నతికి ఎంతో కషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం వచ్చిన పాలకుల నిర్ణయాలు వల్ల సహకార రంగం గాడి తప్పిందని, మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకార రంగం పూర్వ వైభవానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందుకు అనుగుణంగా సహకార చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చామని డిసిసిబి, ఆప్కాబ్, పీఏసీఎస్ ల బలోపేతానికి బ్యాంకింగ్, ఆడిటింగ్ రంగంలో విశిష్ట సేవలను వ్యక్తులను జనరల్ బాడీ లో సభ్యులుగా నియమించామన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందజేస్తున్నామన్నారు. నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇప్పటికే 100 ఏటీఎం సెంటర్లను ప్రారంభించామన్నారు. అనంతరం మంత్రిని పలువురు ప్రముఖులు, రైతులు ఘనంగా సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కోఆపరేటివ్ మేనేజ్మెంట్ డైరెక్టర్ గణేషన్, జాయింట్ రిజిస్ట్రార్ రాధిక మాధవి, జిల్లా సహకార శాఖ అధికారి సుధా భారతి, ప్రకాశం జిల్లా సహకార శాఖ అధికారి రాజశేఖర్, నాబార్డ్ డిడిఎం రవి సింగ్, ఎన్‌డిసిసి బ్యాంక్ సిఇఒ శంకర్ బాబు, సహకార సంఘాల చైర్మన్లు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

శ్యాంసంగ్ ఫోన్లకు ఆదరణ

ప్రజాశక్తి-నెల్లూరు

నేటి పోటీ ప్రపంచంలో సెల్‌ఫోన్ల కంపెనీలు నూతన ఉత్పాదనలు గెలా క్సీ ఫ్లిప్ 5, ఫోల్డు 5 ఫోల్క్స్ వినియోగదారుల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని, శ్యాంసంగ్ సిఇఒ బేబీ పార్క్ తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాల్గవ తరం ఫొల్డబుల్ ఫోన్స్ గెలాక్సీ జడ్ ఫ్లిప్ 4, జడ్ ఫోల్డు 4తో పోలిస్తే ఐదవతరం ఫోన్స్ 28 గంటల్లోనే తాము ఊహించని రీతిలో లక్ష బుకింగ్స్ పూర్తి కావడం సంతోషకరమన్నారు. గతంతో పోలిస్తే ఇది 1.7 రెట్లు ఎక్కువగా ఉందన్నారు. ప్రీ బుకింగ్స్ జులై 27 నుంచి ప్రారంభిచామన్నారు. వీటిని ఈ నెల 18 నుంచి విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినూత్న సాంకేతికతతో వినియోగదారనుల కోరికలు తీర్చడంతో పాటు ఉన్నతమైన ప్రోడక్టును మార్కెట్లోకి తీసుకురావడంతో వినియోగ దా రుల నుంచి ఇంతటి ఆదరణ లభిస్తుం దన్నారు. నూతనంగా మార్కె ట్లోకి విడుదల చేయనున్న ఈ రెండు ఉత్పాదనలు ఐటీ ఎక్స్ సపోర్టు, ఎయిర్ క్రా ఫ్ గ్రేడ్ అల్యూమినియం ఫ్రేమ్, ఫ్లెక్స్ విండో, బ్యాక్ కవర్ రెండింటికి వచ్చేలా కార్నింగ్ గొరెల్లా, గ్లాస్ విక్టర్స్ 2 తో అమర్చడం జరిగిందన్నారు. వినియోగదారులకు సరసమైన ధరలో వీటిని మార్కెటింగ్ చేయడం తమ ప్రత్యేకత అని, ఇంతగా ఆద రిందిన అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం నిర్వాసితుల ఎంపికపై కసరత్తు

ప్రజాశక్తి-గుడ్లూరు: రామాయపట్నం ఓడరేవు నిర్మాణం చురుకుగా సాగుతున్న దశలో పోర్టును మరింత విశాలంగా అభివద్ధి చేసేందుకు కర్లపాలెం నిర్వాసితుల ఎంపికపై కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మొదలుపెట్టారు. పోర్ట్ పరిధిలోని కర్లపాలెం గ్రామస్తుల దగ్గర ఉన్న భూములని స్వాధీనం చేసుకొని పోర్టుని విస్తరించేందుకు ఉపయోగించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. కందుకూరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు కర్లపాలెం గ్రామ పరిధిలో ఉన్న భూములకి ఆర్ఆర్ ప్యాకేజీ కింద పరిహారం చెల్లించేందుకు అర్హుల ఎంపిక గుడ్లూరు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్, రెవెన్యూ సిబ్బందితో ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి శుక్రవారం చర్చలు జరిపారు. ఆర్ ఎస్ ఆర్ లో ఉన్న అర్హులైన పేర్లను పరిశీలించారు. కర్లపాలెం పరిధిలో సేకరించేందుకు రికార్డులను తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పోర్ట్ విస్తీర్ణం పెరిగే కొద్దీ వసతులు కల్పించడానికి అవకాశాలను పరిశీలిస్తున్నారు. కర్లపాలెం లో భూములు కోల్పోతున్న వారందరికీ పరిహారం చెల్లించడమే కాక వారికోసం ప్రత్యేక గ్రామాన్ని నిర్మించేందుకు అంచనాలు రూపొందిస్తున్నారు. మరింత ప్రాధాన్యత పెరిగింది.

చంద్రబాబే దళిత ద్రోహి..?

వైసీపీ దళిత ప్రజా ప్రతినిధులు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఈ సమాజంలో మాజీ ముఖ్య మంత్రి నారా చం ద్రబాబు నాయుడు కంటే దళిత ద్రోహి ఇంకెవరున్నారని వైసిపి దళిత ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అంటూ టీడీపీ దళిత నాయకులు కొణతం రఘబాబు, ఇంగిలేల వెంకట చైతన్య కుమార్, ఊటుకూరు అవినాష్, దార వెంకటేశ్వర్లు, చింతా సీతారామయ్య, కోటేశ్వ రరావులు చే సిన ఆరోపణలను వైసీపీ దళిత ప్ర జాప్రతినిధులు ఎంపిటీసీలు రాయపు శీనయ్య, బల్లి చంద్రశేఖర్, మూగ ధనంజయ్, విడవలూ రు వెంకటేశ్వ ర్లు, తాని తిరుపతి, పాకం ప్రవీణ్, ఈదూరు రమణయ్య, చేసిన విమర్శలను తీవ్రం గా ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏ ర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరు కుంటారా ? అంటూ దళితులను కించపరుస్తూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దళితులు ఎప్ప టికి మరచిపోరన్నారు. సమావేశంలో వైసీపీ దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దళిత నాయకులు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : ఆత్మకూరు నియోజకవర్గంలో రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యుల దష్టికి వచ్చిన రెవిన్యూ సమస్యలపై జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిపై శుక్రవారం కలెక్టరేట్ లో ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ సమక్షంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారి, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని తాసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వచ్చిన ధరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు శాసన సభ్యులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా శాసన సభ్యులు దృష్టికి వచ్చిన పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత మండల తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేలని ఆదేశించారు. సమావేశంలో ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, తహశీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

ఆస్పత్రుల్లో డిఎంఅండ్‌హెచ్‌ఒ పరిశీలన


ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డిఎంఅండ్‌హెచ్‌ఒ పెంచలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఆశాలతో మాట్లాడి అందరికి తగు సూచనలు ఇచ్చారు.తరువాత కొండముడుసు పాలెంలో ఎంపీపీ ఇంటూరి సుశీలచే ప్రారంభించబడిన కంటివెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు.జనార్ధన కాలనీలో కొత్తగా నిర్మాణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ ని ఆయన సందర్శించారు. తదుపరి కోటారెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు డిఎంహెచ్ డాక్టర్ ప్రియంవద ,డాక్టర్ ప్రమోద్, మాచవరం మెడికల్ ఆఫీసర్ కెపి స్వాతి, అర్బన్ డాక్టర్స్ బ్యూల గ్రేస్ ,స్టెల్లా కారుణ్య ఉన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు: మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటరీ, ఇంజినీరింగ్ సెక్షన్ లో కార్మికులను పర్మినెంట్ చేయాలి కార్మికుల సంఖ్యను పెంచాలి పిఎఫ్ సమస్య పరిష్కరించాలి పనిముట్లు ఇవ్వాలి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని జరుగుతున్న చలో విజయవాడ కార్యక్రమం అర్జీని శుక్రవారం మున్సిపాలిటీ మేనేజర్‌కి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్‌ఏ గౌస్, టి వెంకట్రావు, మున్సిపాలిటీ కార్మికుల నాయకులు శేషమ్మ ,వడ్డెముక్కల రమణమ్మ ,శేషు కార్మికులు పాల్గొన్నారు.



దాడులను అరికట్టాలని ర్యాలీ

ప్రజాశక్తి-ఉలవపాడు : మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని సిఐటియు ఆధ్వర్యంలో ఉలవపాడు లో ర్యాలీ శుక్రవారం జరిగింది. మణిపూర్ లో మతోన్మాదులు రగిలించిన మారణ హోమాన్ని, హింసకాండ ను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక సిడిపిఓ ఆఫీస్ నుండి అంగన్వాడీల నేతత్వంలో పట్టణంలో ర్యాలీ జరిగింది. అనంతరం మానవహారం కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీని ప్రారంభిస్తూ ఉలవపాడు సిడిపిఓ బి.విజయ కుమారి మాట్లాడుతూ మణిపూర్ లో జరిగిన ఘటన భారతదేశంలోని మహిళలు సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందని ఇలాంటి ఘటన లు పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అంజమ్మ, కామేశ్వరి, నాగలక్ష్మి, ,రాధ, నీలాంబరి, సిఐటియు నాయకులు సిహెచ్. ఇందిరావతి, వాకా.లతారెడ్డి, ఎం.పద్మావతి, పర్రె. తిరుపతమ్మ, కత్తి.బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న దృశ్యం

వికలాంగుల మధ్య జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడూరి శివ క్రిష్ణ (శ్రీ వాసవి మాత హాట్ సమోసా) వికలాంగుల మధ్య పుట్టినరోజు పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు అల్పాహారం గుంటూరు నల్లపాడు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కె బిఆర్ అనాథ వద్ధాశ్రమంలో ఉన్న వారికి రాత్రి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహదయ రవ్వా శ్రీనివాసులు, చీదెళ్ళ క్రిష్ణ, మేడూరి శివ క్రిష్ణ, ఎం.మాధవ పాల్గొన్నారు.



10 కేజీల వెండి సీజ్

ప్రజాశక్తి-వెంకటాచలం: టోల్ ప్లాజా వద్ద నెల్లూరుకు చెందిన వ్యక్తి వద్ద నుంచి 10 కేజీలు వెండిని సబ్ అధికారులు సీజ్ చేశారు. అధికారుల వివరాలు మేరకు..వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద నెల్లూరు నుంచి తమిళనాడు వెళ్తున్న ఆర్టీసీ బస్సును అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో నెల్లూరు నగరానికి చెందిన నౌషాద్ అలీ వద్ద బిల్లులు లేకుండా తీసుకెళ్తున్న 8 లక్షల విలువ చేసే 10 కేజీల వెండి పట్టుబడింది. కేసును లోతుగా దర్యాప్తు చేసేందుకు వెండిని వెంకటాచలం పోలీసులకు అప్పగించారు. తనిఖీలలో సెబ్ సిఐ నరహరి, ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ అజీజ్ బాషా.. ఈసి పాల్ శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.



దేవాలయానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అంకమ్మ తల్లి భక్తులు కలిసి ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ 7వ తేదీన అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా పునర్నిర్మాణం కోసం శ్రీరామగిరి శంకర్ ప్రసాద్ భార్య అపర్ణ , మల్లికార్జున భార్య ఉషారాణి కలిసి రూ 50,116 విరాళంగా శాసనసభ సభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డి సమక్షంలో ఇచ్చారు. పునర్నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకటరెడ్డి , యడ్లపల్లి బైరాగి చౌదరి, కొడాలి కోటేశ్వరరావు పాల్గొ న్నారు. ఇప్పటివరకు అందించిన దాతలందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు.



వైభవంగా కళ్యాణమహోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ స్కందపురి జనార్ధన స్వామి దేవస్థానం కీర్తిశేషులు శ్రీ రామగిరి భ్రమరాంబ, సుబ్బా రావు కళ్యాణ మండపంలో శుక్రవారం శ్రీ జనార్ధన స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది . ఈ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జనార్ధన స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, ఈటె బైరాగి చౌదరి, శ్రీ రామగిరి వెంకటకష్ణ శంకర్ ప్రసాద్, శ్రీ రామగిరి మల్లికార్జున విద్యా శేఖర్, మాజీ ఏఎంసి చైర్మన్ తోకల కొండయ్య, వైసిపి నాయకులు కొండూరి వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

ఉపాధ్యాయ సంఘం ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసంబద్ధమైన ఉపాధ్యాయుల సర్దుబాటును నిలుపుదల చేయాలంటూ విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనర్ చిట్టేటి రమేష్ మాట్లాడుతూ బదిలీలు, ఉద్యోగోన్నతులు జరిగి రెండు నెలలు పూర్తి కావస్తున్న వారికి ఇంతవరకు జీతాలు రాకపోవడం దారుణమన్నారు. అంతటితో ఆగకుండా మళ్లీ ఇప్పుడు అత్యవసరంగా ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టడం దుర్మార్గమైన చర్యలని ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ వి.వి.శేషులు పేర్కొన్నారు. ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ సి.హెచ్.హజరత్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వచ్చిన 117 జి.ఓ వలన ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం చేస్తూ, బడుగు,బలహీన వర్గాల వారికి విద్యను దూరం చేయడానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు ను నిలుపుదల చేసి,బదిలీలు, ఉద్యోగోన్నతులు పొందిన వారికి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తరువాత డిఈఒ కార్యాలయ ఏడి నారాయణ రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు యస్. దశరథ రాములు,చలపతి శర్మ, పిచ్చి బాబు, సి.హెచ్.చలపతి, నరసిం హులు, నవకోటేశ్వర రావు, పల్లం వేణుగోపాల్, ఆదినారాయణ, మాల్యాద్రి, జుల్ఫికర్ అలీ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

తడి, పొడి చెత్త బుట్టలు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని, ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా ట్రంక్ రోడ్డులోని బొల్లినేని హాస్పిటల్, ఎంజిబి మాల్, కొండాయపాలెం రోడ్, ఏ.సి స్టేడియం, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, కరెంట్ ఆఫీసు కూడలి, వేదాయపాలెం మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ శుక్రవారం పర్యవేక్షించారు. డివిజనుల పరిధిలోని స్థానిక సమస్యలపై అందుకున్న ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు.స్థానికంగా ఉన్న దుకాణాల నిర్వహకులతో మాట్లాడుతూ వ్యర్థాలను డ్రెయిను కాలువల్లో వేయరాదని, ప్రతీ దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్ లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.
5

సచివాలయాల్లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 46/1 దండువారి వీధి, 46/3 బందావనం వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని తనిఖీ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న ఉచిత వైద్యం, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు.సచివాలయాలలో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం డిసిపి దేవీ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మర్మత్

మంత్రి కాకాణిని కలిసిన రామిశెట్టి

ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మారంరెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ రామిశెట్టి తిరుపతయ్య, డైరెక్టర్ గుండ్లపల్లి తిరుపాలు శుక్రవారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరులోని టౌన్ హాల్‌లో జిల్లాలోని సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశం అనంతరం ఆయనను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. జిల్లాలోని అత్యంత వెనుకబడిన మెట్ట ప్రాంతమైన సీతారామపురం మండలంపై ప్రత్యేక చొరవ చూపి మెట్టప్రాంత రైతాంగాన్ని ఆదుకునేలా సహకరించాలని కోరామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారన్నారు.

ఉపఎన్నికల్లో టిడిపిదే విజయం

ప్రజాశక్తి-జలదంకి : ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో 15 వార్డులకు, ఒక సర్పంచ్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన జలదంకిలోని స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాల కాలంగా ప్రజలు వైసిపి పాలనతో విసిగి వేసారి ఉన్నారన్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. టిడిపి ఎప్పుడూ ప్రజా శ్రేయస్సునే కోరుకుంటుందన్నారు. కొండాపురం మండలంలో తహశీల్దార్‌పై నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తీరు సోషల్ మీడియాలో వచ్చిందన్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో తనను ఎంఎల్ఎగా, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల టిడిపి అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం టిడిపి పార్టీ ఎన్నికల పరిశీలకులు, వికాస్ హరికృష్ణ, నాయకులు పచ్చ పెంచలనాయుడు, మేదరమెట్ల శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థి భౌతికంగా చదివే పాఠశాల హాజరు పట్టీ ఆన్‌లైన్‌లో పేరు నమోదై ఉండాలని మండల విద్యాశాఖ అధికారులు షేక్ మస్తాన్ వలీ, తోట, శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రయివేట్ పాఠశాలలను వారు సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించి యాజమాన్యాలకు పలు సూచనలు అందజేశారు.

వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని కావలి ముస్సాపురం గ్రామంలో ఉత్పత్తి పథకంలో భాగంగా లింగ నిర్ధారిత వీర్యం ద్వారా చూలు పశువుల ప్రదర్శన, గర్భకోశ వ్యాధుల ఉచిత చికిత్స శిబిరాన్ని గొల్లపల్లి విజయకుమార్ చైర్మన్ ఎపి పశుసంవర్ధకాభివృద్ధి సంస్థ వారు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కేవలం మాత్రమే పుట్టుకకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 60 వేల పెయ్యి దూడల పుట్టాలని రైతన్నలకు లక్ష్మీ కళ పట్టాలని ఎపి అభివృద్ధి సంస్థ 2023–24 లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలియజేశారు. అందులో భాగంగా కావలి ముస్సాపురంలో లింగ నిర్ధారిత వీర్యం ద్వారా చూలు కట్టిన పశువులు ప్రదర్శన ఏర్పాటు చేసి చూడు పశువుల రైతులకు మినరల్ అందజేశారు. గొల్లపల్లి విజయ్ కుమార్‌ను స్థానిక సర్పంచ్ పోలవరపు వెంకటసుబ్బయ్య, ఘనంగా సన్మానించారు. కలెక్టర్ వారి నుండి పొందిన డాక్టర్ సురేష్ బాబు ప్రాంతీయ పశు వైద్యశాల కలిగిరి వారిని, ఉత్తమ గోపాలమిత్రుడుగా ఎపి పశువుల అభివృద్ధి సంస్థ ద్వారా అసంస పత్రము పొందిన కె.తిరుపాలయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పశు వైద్యశాల అధికారి డాక్టర్ వీరాహరిణి బస్సు, వైద్యులు కొండూరు వారిని అభినందించారు.

సచివాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని సిరిపురం గ్రామపంచాయతీలో మధ్యలో ఆగి పోయిన సచివాలయ భవనాన్ని ఎఇ నాగశంకర్‌సింగ్ శుక్రవారం పరిశీలించారు. ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో నత్తనడకన నిర్మాణాలు అని వచ్చిన కథనంపై స్పందించిన సంబంధిత అధికారులు శుక్రవారం సిరిపురం గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఇ నాగశంకర్‌సింగ్ మాట్లాడుతూ సచివాలయ నిర్మాణం చేపట్టడానికి ఇంతకుముందున్న కాంట్రాక్టర్ మధ్యలో ఆగిపోవడంతో ఈ స్లాబు పనులు ఆగిపోయాయన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్త వారితో ఈ స్లాబు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎల్‌హెచ్ పి సిహెచ్. పి.సౌజన్య, బిల్లర్ శంకరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితురాలికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : బోగోలు గ్రామం బేతనిపేట గ్రామ వాస్తవ్యులు దావులూరు మనోరమ రిటైర్డ్ టీచర్ కుమార్తె దావులూరి రచన కొంతమంది వేధింపుల కారణంగా నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య ప్రయత్నం చేయగా, కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెను శుక్రవారం హుటాహుటిన కావలి ఎంఎల్ఎ డిశ్చార్జ్ చేయమన్నారని సిబ్బంది తెలిపిన నేపథ్యంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఏరియా ఆసుపత్రికి చేరుకొని ఆమెను పరామర్శించారు. పేద ప్రజల పక్షాన తాను ఉన్నానంటూ వారికి ధైర్యాన్ని ఇచ్చారు. ప్రజా వైద్యశాల అనేది తనదో లేక ఎంఎల్ఎదో కాదని ఇది ప్రజలందరి హక్కు అని హితవు పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏగూరు చంద్రశేఖర్, మాలేపాటి నాగేశ్వరరావు, లేళ్లపల్లి సుధీర్ బాబు, బూచి రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సూచనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని నిబంధనలు ఉల్లఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.గిరిబాబు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని ఆటోడ్రైవర్లకు స్టేషన్ ఆవరణలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి సబ్ డివిజన్ పపోలీస్ అధికారి ఎం.వెంకటరమణ కావలి 1వ పట్టణ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, కావలి 2వ పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎ.సుధాకర్, సిబ్బందితో కలిసి శుక్రవారం స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు.

ప్రజాశక్తి-జలదంకి : వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలని కావలి డిఎస్‌పి వెంకటరమణ స్పష్టం చేశారు. జలదంకి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సిఐ మహమ్మద్ ఫిరోజ్‌తో కలిసి ఆటో యజమానులు, స్కూటరిస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్ఐ పి.ఆదిలక్ష్మి, ఎఎస్ఐలు దేవదాసు, హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ట్రాన్స్‌కో డిఇ జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ట్రాన్స్‌కో ఎఇ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి మండలంలో 34 కాలనీల్లో 19 బృందాలతో ప్రత్యేక డ్రైవ్ ద్వారాతనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏడిఇ రవిచంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అన్ని గ్రామాల ఎస్‌సి కాలనీల్లో శుక్రవారం కలిగిరి సబ్ డివిజన్‌కు చెందిన పలువురు విద్యుత్ శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మొత్తం 920 గృహాలను తనిఖీ చేయగా అందులో 152 గృహాలకు విద్యుత్ మీటర్ లేకుండానే వినియోగిస్తున్నారని గుర్తించామన్నారు.

లోన్‌కు గడువు తేదీ పెంపు

ప్రజాశక్తి-కావలి : వికలాంగులకు వ్యక్తి గత లోన్స్ కోసం 16 నుంచి 31వ తేదీ వరకు గడువు పెంపు జరిగిందని, ఇప్పటి వరకు తమ అర్జీలు నెల్లూరు వికలాంగుల ఆఫీస్‌లో ఇవ్వనివారు 31వ తేదీ వరకు పొడిగించిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మందవ వెంకటరావు ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు లబ్ధిదారులుగా ఉన్న వారు అర్హులని తెలిపారు. రూ.50 వేల నుండి రూ.10లక్షల వరకు రుణ సౌకర్యానికి అర్హతలని తెలిపారు.

ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కావలి : విద్యార్థులలో రక్తదానంపై అవగాహన కల్పించేందుకు 10.కె. బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు చెన్నంశెట్టి దినేష్ తెలిపారు. శుక్రవారం గాయత్రినగర్‌లోని నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఉచిత రక్త నిర్ధారణ పరీక్షలు, రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రొటేరియన్ మహ్మద్ వసీమ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దినేష్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సహకారంతో 10వేల మంది విద్యార్థులకు గ్రూపు నిర్ధారణ రక్తపరీక్షలు నిర్వహించి, రక్తదానంపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.మాధవరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ వసీమ్, రొటేరియన్లు గోపికృష్ణ, ఓగూరుబి వెంకటేశ్వర్లు, పొట్లా సాయి విరల్, మొగల్ సలీంబేగ్, జె.మల్లికార్జునరావు, రెడ్‌క్రాస్, నలంద సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి అధికారంలోకి రావాలని పూజలు

ప్రజాశక్తి-కొడవలూరు : వచ్చే ఎన్నికలలో వైసిపి ఘన విజయం సాధించాలని కోరుతూ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు ఆధ్వర్యంలో శబరిమలలోని అయ్యప్ప స్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గంధం వెంకటేశ్వర్లు శేషయ్య, నాయకులు అడపాల మోహన్‌కృష్ణ, కొండా శ్రీనివాసులు రెడ్డి, తాడిపత్రి భాస్కర్, చిమట శేషగిరి, రామిరెడ్డి రాజేష్ రెడ్డి ఉన్నారు.

నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

జాతీయ రహదారి నెంబర్ 67 నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు డిమాండ్ చేశారు. జాతీయ రహదారి 67లో భూములు కోల్పోతున్న ముత్తుకూరు, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు, చేజర్ల, కలువాయి, అనంతసాగరం, మర్రిపాడు మండ లాల్లోని భూ నిర్వాసితులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో బయల్దేరిన జాతా శుక్రవారం అనంతసాగరం మండలానికి చేరుకుంది. మండలంలోని లింగంగుంట, పాతదేరాయపల్లి, ఇనగ లూరు, వెంగంపల్లి, ఆమని చిరువెళ్ల గ్రామాలలోని భూనిర్వాసిత రైతులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా కార్యదర్శి


మాట్లాడుతున్న మంగళ పుల్లయ్య

మంగళ పుల్లయ్య మాట్లాడుతూ మండలంలో మొత్తం 150 ఎకరాల భూమిని రైతులు కోల్పోయారని, మండలాల రెవెన్యూ అధికారులు రైతులకు నష్టపరిహారం గురించి ఇంతవరకు నోటీసులు ఇవ్వకుండా, కనీసం అవార్డు ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. చేజర్ల మండలంలోని కాకువాయి, నాగులేటూరు గ్రామాలలోని రైతులకు మోసపూరితంగా వారి వద్ద నుంచి భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు బ్యాంక్ అకౌంట్లు తీసుకొని రూ.3లక్షలు వేయడం దుర్మార్గమన్నారు. ఆరుగాలం కష్టించి భూమిని నమ్ముకునే బతికే రైతుకు ద్రోహం చేసే విధంగా మండలాల అధికారులు ఉన్నారని విమర్శించారు. కావున భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఆగస్టు 21వ తేదీ సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున భూములు కోల్పోతున్న రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, పాత దేవరాయ పల్లి సర్పంచ్ రమీజా బేగం, సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం అనంతసాగరం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, వ్యకాసం మండల కార్యదర్శి సత్తార్, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

ముదివర్తిపాళెం కాజ్‌వేను నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ముదివర్తి నుండి ముదివర్తిపాలెం కాజ్‌వేను వెంటనే నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గురునాధం డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పల్లిపాడు నుండి గంగపట్నం వరకు ప్రజా పోరుయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ప్రజాపోరుయాత్ర చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరించాలని, లిక్విడేషన్ ఆర్డర్‌ను రద్దు చేయాలన్నారు. రాచర్లపాడు ఇఫ్కో భూములకు నష్టపరిహారం రైతులకు అందించాలన్నారు. పరిశ్రమలు స్థాపించి స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. చంద్రశేఖరపురం పరిశ్రమల స్థాపనకు ఎపిక్ సంస్థ ద్వారా సేకరించిన భూముల్లో పరిశ్రమలు స్థాపించాలన్నారు. కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మించాలన్నారు. నియోజకవర్గంలోని ఆర్అండ్‌బి, లింకు రోడ్లను మరమ్మతు చేయాలన్నారు. చెరువు


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

లోతట్టు సాగుదారులను గుర్తించి పట్టాలివ్వాలన్నారు. నియోజకవర్గంలో ఇసుక మట్టి మాఫియాను అరికట్టి ప్రకృతి వనరులను కాపాడాలన్నారు. పారుదల కాలువలు ఆధునికీకరించాలన్నారు. కొడవలూరు రైల్వే గేట్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య, టివివి ప్రసాద్, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మరుబోయిన రాజా, పి.మురళి, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, చీమకుర్తి శ్రీనివాసుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థిని కాను.. పరిశీలకుడినే మాత్రమే..

- ఉదయగిరి నియోవకవర్గ పరిశీలకుడు కొడవలూరు ధనుంజయరెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిని కానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను నియోజకవర్గ పరిశీలకుడిగా మాత్రమే నియమించారని


మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కొడవలూరు ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి స్వగృహంలో జగనన్న మా భవిష్యత్ జెసిఎస్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయరెడ్డి మాట్లాడుతూ ఒకరికొకరు సహరించుకొని పార్టీ అజెండాను ముందుకు తీసుకువెళ్లాలని, ప్రజలకు అందే సంక్షేమ ఫలాలలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే సమన్వయకర్త దృష్టికి తీసుకు వెళ్లాలని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. చెప్పుకోలేని విషయాలు తన దృష్టికి తీసుకువస్తే అందరం కలిసికట్టుగా పరిష్కరించుకుందామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో లేవు అనేలా ప్రతి ఇంటిపై వైసిపి జెండాను ఎగిరంచి ప్రతిపక్షాల గుండెల్లో వణుకు పుట్టించాలని తెలిపారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలవుతున్న ఇప్పటికీ 17, 18 మంది ముఖ్యమంత్రులుగా చేశారని తెలిపారు. ఇంతవరకు ఎవరూ ఏర్పాటు చేయని కన్వీనర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి చిన్న వయసులోనే ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఈ వ్యవస్థ చాలా బాధ్యతతో కూడిన వ్యవస్థ అని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకొని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువ నాయకులు అభినయరెడ్డి, జెసిఎస్ రీజనల్ కోఆర్డినేటర్ శివ శంకర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, అన్ని మండలాల కన్వీనర్లు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసీలు, సర్పంచులు, సచివాలయం మండల జెసిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

రేపు జనసేనలోకి వైసిపి నేత చేరిక

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి గ్రామంలో ఆదివారం వైసిపి నుంచి జనసేన పార్టీలోకి భారీ చేరికలు కార్యక్రమాలు ఉన్నాయని ఆ పార్టీ నాయకులు కృష్ణంశెట్టి దిలీప్‌కుమార్ ప్రకటనలో తెలియ జేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పట్టణ అధ్యక్షులుగా ఉన్న బండారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ, నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం చేరికలు కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

హామీని నెరవేర్చిన ఎంఎల్ఎ మేకపాటి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బూదవాడ నుండి పాతూరుకు సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు వాహనదారులు అవస్థలు పడుతుండేవారని, వారికి ఉపఎన్నికల ప్రచారం కోసం గ్రామానికి వచ్చిన మేకపాటి విక్రమ్ రెడ్డికి వైసిపి నాయకులు ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డిలు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులకు హామీనిచ్చారు. ఎంఎల్ఎ చొరవతో ఎంపిపి స్కూల్ దగ్గర నుండి పాతూరు గ్రామంలోకి సిమెంట్ రోడ్డును వేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. సర్పంచ్ హరిబాబు, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ శివసాయి కుమార్ రాజు, చింతగుంట రామకృష్ణా రెడ్డి, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- సుజాత నగర్‌లో సందర్శించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్

స్థానిక 38వ వార్డులో ఉన్న సుజాత నగర్‌లో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆ వార్డులో పరిశీలించిన అక్కడి ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రజలు సిపిఎం నాయకులకు తెలియజేశారు. తమ కాలనీలో 40 కుటుంబాలు ఉన్నాయని అడవిలో బతుకుతున్నామన్నారు. అందరం గిరిజనులమని మా కాలనీకి పూర్తిగా తాగునీటి సరఫరా కావడం లేదని, రోజు మార్చి రోజు రెండు కొళాయిలకు రెండు రెండు బిందెలు మాత్రమే వస్తాయని తెలిపారు. మరికొన్ని కొళాయిలు పూర్తిగా నీళ్లు రావని చాలీచాలని నీళ్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితుల్లో ఉన్నామని, ఈ కాలనీలో రెండు బోర్లు ఉన్నాయని ఈ రెండు బోర్లు రెండో, మూడో బిందెలు వచ్చి తర్వాత నీళ్లు రాకుండా ఆగిపోతాయని తెలిపారు. తమ కష్టాలు ఎంతో మంది అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు చెప్పుకున్నామని ఒక ట్యాంకర్ మాత్రం రెండు రోజులకు ఒకసారి వచ్చి నీళ్లు పోస్తున్నాయని తెలిపారు. అవి కూడా ఉప్పునీళ్లని ఆ నీళ్లతో బియ్యం పప్పు కూడా ఉడకవని సక్రమంగా అన్నం కూడా తినలేని పరిస్థితులలో ఉన్నామన్నారు. తమకు పుష్కలంగా తాగునీరు


తమ ఆవేదనను సిపిఎం నాయకులు తెలియజేస్తున్న గ్రామస్తులు

కూడా లేదని కావలి పట్టణానికి అతి దగ్గరలో ఉన్నామని కావలి పట్టణానికి వచ్చిన తాగునీరు గిరిజనులమైన తమ కాలనీకి రాకపోవడం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎన్నికల అప్పుడు వచ్చి వాగ్దానాలు చేసిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు గెలిచిన తర్వాత ప్రభుత్వాలు మారుతున్న మా కష్టాలు మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ మీకు తాము అండగా ఉంటామని మీ సమస్యల పరిష్కారానికి సమైక్యంగా ఇక్కడి ప్రజలు పోరాటాలు చేయాలని పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని మీ పోరాటాలకు తాము అండగా ఉంటామని మీ సమస్యల పరిష్కారానికి మావంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య నాయకులు జి.మధుసూదన్ రావు, బి.కృష్ణయ్య, ప్రజలు పాల్గొన్నారు.

పాళీ గ్రానైట్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీనరసింహ పాళీ గ్రానైట్ షాప్‌ను ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. తమ గ్రామానికి చెందిన సిద్ధం వెంకటేశ్వర్లు, సుబ్బారావు ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ షాపును ఆత్మకూరు 13వ వార్డు కౌన్సిలర్ టి.తిరుపతమ్మతో కలిసి వేణుగోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేశా ఈ షాపును ప్రారంభించారు. అనంతరం షాపులో పూజా కార్యక్రమం పూర్తిచేసి నిర్వాహకులు సిద్ధం వెంకటేశ్వర్లు, సుబ్బారావులను అభినందన శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు ప్రాంతంలో మొట్టమొదటి సారిగా ఇటువంటి నూతన టెక్నాలజీతో ప్రవేశ పెడుతున్న ఈ పాళీ గ్రానైట్ వ్యాపారం విజయవంతంగా నిర్వహించుకోవాలని ఖాతాదారులకు



నమ్మకమైన నాణ్యవంతమైన సేవలు అందించి వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అలాగే పాళీ గ్రానైట్ తక్కువ ఖర్చుతో మీ ఇంటిని అందంగా మార్చేస్తుందని తెలియజేశారు. తమ వ్యాపారం అభివృద్ధికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రావులకొల్లు వైసిపి నాయకులు మోహన్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిద్ధం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను తెలుసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

వైసిపి ప్రభుత్వం గత కొన్ని నెలలుగా "గడప గడపకు వైసిపి" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ అధినేత పిలుపు మేరకు చేస్తుందని, అది ప్రజాప్రతినిధులు స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా ఉంటే బాగుంటుందని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద పేర్కొన్నారు. ఎంఎల్ఎలు తమతమ నియోజక వర్గాల్లో అన్ని ప్రాంతాలూ తిరుగుతూ ఇంటింటి, వార్డు వారీ పర్యటనలు చేస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ ఎటూ వెళుతున్నపుడు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా తెలుసుకుని, అక్కడికక్కడే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ఆయా ఎంఎల్ఎలు చర్యలు చేపట్టాలన్నారు. ఆ విధంగా ముఖ్యమంత్రి తగిన సూచనలు చేసి సమస్యల తక్షణ పరిష్కారానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయ చేయాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని ఎల్ఆర్ అగ్రహారం పంచాయతీ సర్పంచ్ స్థానానికి శనివారం పోలింగ్ జరగనున్న నేతృత్వంలో జిల్లా పంచాయతీ అధికారిని సుస్మితారెడ్డి పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఎల్ఆర్ అగ్రహారం, తాగేటివారి పాలెంలోని 6పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద, వసతులు సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శి కె.రామకృష్ణారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్‌బాబు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతర ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని అరుంధతీయపాలెంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే మాతమ్మ జాతర శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో మొదటి రోజు పాలభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు చెరువు సమీపంలోని గంగమ్మ దేవాలయం నుండి పాల బిందెలతో ఊరేగింపుగా బయల్దేరి మాతమ్మ దేవస్థానానికి చేరుకున్నారు. ఇక్కడ మాతమ్మకు పాలాభిషేకం చేశారు. రెండవ రోజు శనివారం నాడు కుంకుమార్చన మూడవరోజు ఆదివారం పొంగళ్ల కార్యక్రమం నిర్వహిస్తామని మూడు రోజులపాటు ఈ ప్రాంత ప్రజలు భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో మాతమ్మ తిరునాళ్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-కోవూరు : జొన్నవాడ కామాక్షితాయి ఆశీస్సులతో కోవూరు నియోజక వర్గంలో



ప్రారంభిం చిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావచ్చిందని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. తనను నడిపించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, పార్టీ శ్రేణులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా నన్నారు. శుక్రవారం ఎంఎల్ఎ గడప గడపకు.. కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు రెడ్డి, పి.రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపిపి పార్వతి, వైస్ ఎంపిపి శివుని నరసింహారెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయ, తదితరులు పాల్గొన్నారు.


పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి స్వాగతం

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని రామచంద్రాపురం పంచాయతీలో శుక్రవారం ప్రతి అడుగు ప్రజల కోసమే కార్యక్రమానికి మహిళలు మంగళ హారతులతో పోలంరెడ్డి దినేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి వైఎస్ కుటుంబం సహకారం

ప్రజాశక్తి-కావలి

కావలి 22వార్డులో అభివృద్ధికి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కుటుంబమే ఎక్కువగా సహకరించారని, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం 22వ వార్డులో వారు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు.


మేనిఫెస్టోను అందజేస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

గతంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజీవ్ నగర బాట " కార్యక్రమానికి వచ్చినపుడు వెంగళరావు నగర్‌లో సిమెంట్ రోడ్లు, ఇతర అభివృద్ధి కోసం రూ.9.75కోట్లు నిధులు మంజూరు చేశారని వారు గుర్తు చేశారు. అదేవిధంగా ఇక్కడి ప్రజల చుక్కల భూముల సమస్యను సిఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల కావలికి వచ్చి పరిష్కరించారని తెలిపారు. అభివృద్ధి ప్రదాత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పులి చక్రపాణి, పులి రజని, జనిగర్ల మహేంద్ర యాదవ్, నాయుడు రామ్ ప్రసాద్, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, షేక్. ఆబిద్, వింతా ప్రభాకర రెడ్డి, కృష్ణారెడ్డి, షేక్.మస్తాన్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మొరాయించిన ఎటిఎం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్‌కు సంబంధించిన ఎటిఎం కేంద్రం సక్రమంగా పని చేయడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.



రెండు రోజులకు ఒకసారి మూడు రోజులకు ఒకసారి మూతపడడంతో వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలియజేశారు. మండల కేంద్రం కావడంతో ప్రజలు ఎక్కువమంది వరికుంటపాడుకు వస్తూ ఉంటారన్నారు. ఎటిఎం పనిచేయని కారణంగా 10 కిలో మీటర్ల దూరం ఉండే పామూరుకు కాని 15 కిలోమీటర్ల దూరంలో దుత్తలూరు కానీ వెళ్లాల్సి రావడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం మాత్రం శూన్యం. సంబంధిత అధికారులు సక్రమంగా ఎటిఎం కేంద్రాన్ని నడపాలని వినియోగదారులు, సామాన్యులు కోరుకుంటున్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి


- జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాల్లో ప్రజలు తెలుపుతున్న రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్‌ను, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్ ఆత్మకూరు ఆర్‌డిఒ, నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లు, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆత్మకూరు నియోజకవర్గంలో గుర్తించిన రెవెన్యూ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న సమయంలో ప్రజలు ఎక్కువగా రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నారని, ఇందుకోసం నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల విషయంలో సర్వే నిర్వహించి జాబితాలను సిద్ధం చేసి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లామని, జిల్లా ఉన్నతాధికారులు సైతం ఈ సమస్యలపై చొరవ చూపి త్వరగా పరిష్కరించేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో చుక్కల భూముల సమస్యల పరిష్కారం కోసం రెండవ విడత కింద 6వేల ఎకరాలు అధికారులు గుర్తించారని, ఈ నెలాఖరులోగా ఆ భూములను నిషేధిత జాబితాల నుండి తొలగించి ప్రజలకు పూర్తి హక్కులు కల్పించే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గంలో సాదాబైనామా భూములకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరడంతో స్పందించిన కలెక్టర్ ప్రజలు గ్రామ రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తే వారికి చట్ట ప్రకారం నోటిసులు అందచేసి అర్హులైన వారికి భూములు అందజేస్తామని తెలిపారు. అంతేకాక ఎక్కువ మంది రైతులు తమ భూములకు నోషనల్ ఖాతాలు ఉన్నాయని, తమకు 1బిలు మంజూరు చేయించాలని విన్నవిస్తున్నారని, ఈ విషయమై జిల్లా ఉన్నత అధికారులు చొరవ చూపితే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. స్పందించిన కలెక్టర్, మండల తహశీల్దార్లు మండలం మొత్తం మీద ఇలా ఉన్న అన్నింటినీ జాబితాను సిద్ధం చేసి జాయింట్ కలెక్టర్‌కు నివేదించాలని, సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించవచ్చునని సూచించారు. అసైన్ మెంట్ పట్టాలు మంజూరు విషయంలో అర్హులైన వారికి భూమిపై సాగు చేసుకుంటుంటే వారికి భూములు మంజూరు చేయించే విధంగా చూడాలని కలెక్టర్‌కు విన్నవించారు. అనంతసాగరం – మర్రిపాడు మధ్య నిర్మిస్తున్న రహదారి నిర్మాణంలో రెవెన్యూ, దేవాదాయ, అటవీశాఖ అధికారులు ఆ స్థలం పరిధిలోకి వస్తుందంటూ తెలుపుతున్నారని, ఈ విషయమై చొరవ చూపాలని కోరడంతో ఆ మూడు శాఖల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నియోజక వర్గంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి కలెక్టర్‌ను కోరడంతో స్పందించిన ఆయన అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారి, తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎడమ కాలువ తూము గేటుకు మరమ్మతులు

ప్రజాశక్తి - లింగసముద్రం : రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ తూము గేటును అధికారులు మరమ్మతులు చేయించారు. ఎడమ కాలువ తూము గేటు విరిగి కింద పడిపోవడంతో తూము గేటు పైకి లేవడంలేదు. దీంతో ప్రాజెక్టు అధికారులు గతంలో నామమాత్రం మరమ్మతులు చేయడంతో ఎలాంటి ప్రయోజనమూ లేకుండా పోయింది. రానున్న వర్షాకాలంలో ప్రాజెక్టులోకి నీళ్లు చేరితే కాలువకు నీళ్లు విడుదల చేయాడానికి ఇబ్బందులు వస్తాయని ఆయకట్టు రైతులు ఆందోళన చేశారు. దీంతో అధికారులు స్పందించి తూము గేటును పూర్తి స్థాయిలో మరమ్మతులు చేశారు. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.



In The Court of The I Addl. District Judge : Nellore

O.S.No. 163 / 2009

Pulimi Venkata Reddy - Plaintiff

Vs

Vallam Nagendra - Defendants

Notice to Defendant

Vallam Nagendra,
S/o **Subbanna,** D.No.17/411,
Thipparajuvari Street, Nellore.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా లో మీకు నోటీసు నిమిత్తం **తేది:1-9-2023** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీపరోక్షమున తీర్మానించబడును.

పి.శ్రీనివాసులు రెడ్డి,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

ఆర్డరు–21 రూలు–54 సి.పి.సి. నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No. 48/2022
O.S.No. 259/2015

కొండూరి వెంకట రామిరెడ్డి – డి.హెచ్.ఆర్./వాది
Vs
గొత్తుల భూషయ్య ఉరఫ్ చిన భూషయ్య – జె.డి.ఆర్./ప్రతివాది

టు,
గొత్తుల భూషయ్య ఉరఫ్ చిన భూషయ్య, తండ్రి **కోటయ్య,** డోరు నెంబరు: 2/35, రెడ్డిపాలెం గ్రామం, పలుకూరు పంచాయితీ, కందుకూరు మండలం, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు వ్యవహారములోని డిక్రీ హోల్డరు / వాది తనకు రావలసియున్న కోర్టు డిక్రీ తాలూకు బాకీని రాబట్టు కొనుటకు గాను మీకు చెందియున్న ఇ.పి. షెడ్యూలు ఆస్తులను పై కోర్టు ద్వారా జప్తు చేసి తదుపరి వేలం జరిపించి తనకు రావలసియున్న బాకీని వసూలు చేయించమని కోరుచూ పై నంబరు అమలు దరఖాస్తును దాఖలు పరచగా మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించిననూ జారీ కానందున పై కోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని మీ కేసును **తేది: 06-09-2023 నకు** వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 06-09-2023 న ఉదయం గం|| 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరు పడి మీరు తెల్పుకోవలసిన ఆక్షేపణలు తెల్పుకోగలరు. లేనియెడల పై వాజ్యము మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఆదేశానుసారం
ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డి.హెచ్.ఆర్.తరపు న్యాయవాది, కందుకూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.